ఆస్తి కోసం వేధింపులు..

## మహిళ ఆత్మహత్య

బావిలో మహిళ మృతదేహం లభ్యం..

భర్త, సోదరిపై కేసు నమోదు

మెట్‌పల్లి ఆగస్ట్ 10 : (నినాదం) ఆస్తి కోసం వేధింపులకు గురై మహిళ ఆత్మహత్యకు పాల్పడినట్లు మెట్‌పల్లి పోలీస్‌స్టేషన్‌లో కేసునమోదైంది. ఎస్సై పి. కిరణ్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం..



02


# నినాదం

నిఖార్సైన జర్నలిజం

కరీంనగర్ - నిజామాబాద్ - ఆదిలాబాద్ - పెద్దపల్లి | మంగళవారం, 11 ఆగస్టు 2026




# మద్యం రహిత మంచిరామి...



- మండలంలో మార్పుకు తొలి అడుగు...
- మద్యం వద్దు....
- కుటుంబ సంక్షేమమే ముద్దు...
- అభివృద్ధికి కొత్త నిర్వచనం....
- మంచిరామి సర్పంచ్ ఉప్పు లక్ష్మి సంచలన నిర్ణయం..
- మహిళలు, యువత సంక్షేమమే ధ్యేయం...

04

సుల్తానాబాద్, ఆగస్టు 10 (నినాదం):
మద్యం మహమ్మారికి అడ్డుకట్ట వేసి గ్రామాన్ని ఆ రోగ్యకరమైన స మాజంగా తీర్చిదిద్దాలనే సంక ల్పం తో సుల్తానాబాద్ మండలం మంచిరామి గ్రా మ సర్పంచ్ ఉప్పు లక్ష్మి సంచలన నిర్ణయం తీసు కున్నారు. గ్రామంలో బెల్ట్‌షాపులను పూర్తిగా నిషే ధించే దిశగా అడుగులు వే స్తూ.. 'మద్యం రహిత మంచిరామి' లక్ష్యంగా ముందుకు సాగుతున్నా రు. మండలంలోనే తొలిసారిగా బెల్ట్‌షాపుల ని యంత్రణకు గ్రామ స్థాయిలో చొరవ చూపిన స ర్పంచ్ నిర్ణయంపై సర్వత్రా చర్చ జరుగు తోంది.

### మద్యం విక్రయాలకు కళ్లెం....

గ్రామాల్లో బెల్ట్‌షాపుల ద్వారా సుల భంగా మద్యం అందుబాటులోకి రావడంతో కుటుంబాల్లో ఆర్థిక ఇ బ్బందులు, గొడవలు, అనారోగ్య సమస్యలు పె రుగుతున్నాయనే ఆందోళన వ్యక్తమవుతోంది.





దీక్ష జూనియర్ కళాశాలలో

## ఫ్రెషర్స్ డే వేడుకలు

03



నిర్మల్ ప్రతినిధి, ఆగస్టు 10 ( నినాదం): పట్టణంలోని ప్రముఖ విద్యా సంస్థ 'దీక్ష జూనియర్ కళాశాల'లో నూతనంగా చేరిన ప్రథమ సంవత్సరం విద్యార్థులకు స్వాగతం పలుకుతూ 'నవ ప్రస్థానం' పేరుతో ఫ్రెషర్స్ పార్టీ వేడుకలను అత్యంత వైభవంగా, ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించారు. నూతన విద్యార్థుల్లోని భయాన్ని పోగొట్టి, వారిని ద్వితీయ సంవత్సరం విద్యార్థులతో ఆత్మీయంగా ముడిపెట్టేందుకు ఏర్పాటు చేసిన ఈ వేడుక కళాశాల ప్రాంగణంలో పండుగ వాతావరణాన్ని తలపించింది. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రముఖ వైద్యులు డాక్టర్ ప్రమోద్ చంద్ర రెడ్డి, జిల్లా లేబర్ కమిషనర్ ముత్యం రెడ్డి హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను అధికారికంగా ప్రారంభించారు.

### లక్ష్య సాధనకు శ్రమించడమే మార్గం ముఖ్య అతిథులు

ఈ సందర్భంగా ముఖ్య అతిథి డాక్టర్ ప్రమోద్ చంద్ర రెడ్డి మాట్లాడుతూ--- ఇంటర్మీడియట్ విద్య అనేది ప్రతి విద్యార్థి జీవితంలో అత్యంత కీలకమైన మైలురాయి అని పేర్కొన్నారు. కాలేజీ దశలోనే భవిష్యత్తుకు బలమైన పునాది పడుతుందని, ఈ రెండేళ్ల కాలాన్ని విద్యార్థులు పూర్తి శ్రద్ధతో ఉపయోగించుకోవాలని సూచించారు. సరైన ప్రణాళిక, పట్టుదలతో చదివితే ఎలాంటి కష్టమైన లక్ష్యాన్నైనా సులువుగా సాధించవచ్చని ఆయన ఆకాంక్షించారు.




## సీసీ కెమెరాలు ఎత్తుకెళ్లిన దొంగలు

లక్ష్మణ చాంద : ఆగస్టు 10 ( నినాదం): లక్ష్మణ్ చందా మండలంలోని వడ్యాల్ గ్రామ విడిసి ఆధ్వర్యంలో ప్రాథమిక పాఠశాల ముందు శివాజీ చౌక్ లో ఏర్పాటుచేసిన సోలార్ కెమెరాలు ఆదివారం అర్ధరాత్రి గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేసి ఎత్తుకెళ్లారు. ఈ విషయమై పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు సర్పంచి నరేష్, విడిసి కోశాధికారి రాజేంద్రప్రసాద్ తెలిపారు.





## తిప్పాపూర్ పిఏసిఎస్ ప్రమాణ స్వీకారానికి షబ్బీర్ అలీ

### రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యం:

### ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్.

కామారెడ్డి రూరల్,ఆగస్టు 10 ( నినాదం ) : కామారెడ్డి నియోజకవర్గంలోని బిక్నూర్ మండలం తిప్పాపూర్ గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లిమిటెడ్ (పిఏసిఎస్) నూతన పాలకవర్గ సభ్యుల ప్రమాణ స్వీకారోత్సవ మహోత్సవం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి తెలంగాణ ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ ముఖ్య అతిథిగా పాల్గొని నూతన పాలకవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా తిప్పాపూర్ పిఏసిఎస్ నూతన చైర్మన్‌గా తిరుపారి భీమ్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేశారు.

04



# కోడిపందేల స్థావరంపై సదాశివనగర్ పోలీసుల దాడి.

### 12 మంది అదుపులోకి..

### వాహనాలు,నగదు,కోడిపందేల కత్తులు స్వాధీనం.



**కామారెడ్డి రూరల్,ఆగస్టు 10 ( నినాదం ) :** సదాశివనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని తిర్మాన్‌పల్లి గ్రామ శివారులో గల ఇటుక బట్టీ ప్రాంగణంలో కోడిపందేలు నిర్వహిస్తున్నారనే విశ్వసనీయ సమాచారం మేరకు సిసిఎస్ కామారెడ్డి వారి సహకారంతో సదాశీ వనగర్ పోలీసులు దాడి నిర్వహించారు.ఈ దాడిలో కోడిపందేలు నిర్వహిస్తున్న 12 మం దిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.వారి వద్ద నుంచి 09 ద్విచక్ర వాహనాలు,03 కార్లు, 11 మొబైల్ ఫోన్లు,రూ.45,050 నగదు,65 కోడి పందేల కత్తులను స్వాధీనం చేసుకున్నారు.ఈ ఘటనపై సదాశివనగర్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నా రు.చట విరుద్ధంగా కోడి పందేలు,జూదం వంటి కార్యకలాపాలు నిర్వహించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు స్పష్టం చేశారు .ప్రజలు ఇలాంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలకు దూరంగా ఉండాల ని,ఎక్కడైనా ఇలాంటి కార్యకలాపాలు జరుగుతున్నట్లు సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలియజేయాలని సూచించారు.ప్రజలు అందించే సమాచారాన్ని గోప్యంగా ఉంచుతామని పోలీసులు తెలిపారు.

### "హర్ ఘర్ తిరంగా" ఇంటి పై జెండా ఆవిష్కరించిన

# అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్...



నిజామాబాద్ ప్రతినిధి, ఆగస్టు 10 (నినాదం) : స్వాతంత్ర సమరయోధుల పోరాట స్ఫూర్తితో దేశ ప్రధాని నరేంద్ర మోడీ పిలుపు మేరకు ప్రతి ఒక్కరూ తమ ఇంటిపై జాతీయ పతాకాన్ని ఆవిష్కరిం చాలని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనా రాయణ పిలుపునిచ్చారు. సోమవారం మిర్చి కంపౌండ్ లో గల తమ ఇంటిపై జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా ప్రతి సంవత్సరం మాదిరిగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరిం చడం జరిగిందన్నారు.

### ఎరాజ్ పల్లి నూతన గ్రామ అభివృద్ధి కమిటీ ఎన్నిక



**బోధన్ ప్రతినిధి, ఆగస్టు 10:(నినాదం ):** ఎరాజ్ పల్లి గ్రామంలో సర్పంచ్ దాస్ గౌడ్ అధ్యక్షతన నూతన గ్రామాభివృద్ధి కమిటీ ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులు గా పెద్దోళ్ల నరసింహారెడ్డి, ఉపాధ్యక్షులుగా టి. శ్రీనివాస్, మేత్రి శ్రావణ్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా కుపిర్యాల రామచందర్,క్యాషియర్ గా నడిపి గంగారెడ్డి,వెంకటేశం, సమాచార కార్యదర్శిగా శ్యాం కుమార్, 32 మంది సభ్యులను ఎన్నుకు న్నారు. అనంతరం నూతన కమిటీని గ్రామ సర్పంచ్ దాస్ గౌడ్, గ్రామ పెద్దలు సన్మానించారు. ఈ కార్యక్రమం లో ఉప సర్పంచ్ పవన్, మాజీ ఎంపిటిసి గోపాల్, తదితరులు పాల్గొన్నారు.ంంం

# చదువుకున్న బడిని సందర్శించిన షబ్బీర్ అలీ

### తాను విద్యనభ్యసించిన పాఠశాల అభివృద్ధికి రూ.5 కోట్లు మంజూరు చేయించిన కామారెడ్డి ముద్దుబిడ్డ.

### పాత భవనం కూల్చే ముందు క్లాస్‌రూమ్‌లో కూర్చొని నాటి జ్ఞాపకాలను నెమరువేసుకున్న ప్రభుత్వ సలహాదారు.

### ఒక మనిషి జీవితంలో ఎన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించినా...

### తనను తీర్చిదిద్దిన పాఠశాల జ్ఞాపకాలను మాత్రం ఎప్పటికీ మరచిపోలేడు.

### అందుకు నిదర్శనంగా నిలిచారు కామారెడ్డి ముద్దుబిడ్డ,మాజీ మంత్రి,

### రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్.









**కామారెడ్డి రూరల్,ఆగస్టు 10 ( నినాదం ) :** తాను విద్యనభ్యసించిన కామారెడ్డి జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలను బుధవారం సందర్శించిన షబ్బీర్ అలీ పాత భవనాన్ని చూసి ఒక్కసారిగా భావోద్వేగానికి గురయ్యారు.చిన్ననాటి అడుగులు వేసిన ప్రాంగణం,విద్యాబుద్ధులు నేర్చుకున్న తరగతి గదులు,తనతో కలిసి చదువుకున్న స్నేహితులు ఒక్కొక్కటి ఆయన కళ్లముందు మెదిలాయి.పాత భవనాన్ని కూల్చి ఆధునిక వసతులతో నూతన పాఠశాలగా తీర్చిదిద్దే క్రమంలో భాగంగా ఆయన పాఠశాలను సందర్శించారు.తాను చదువుకున్న తరగతి గదిలోకి వెళ్లి కొద్దిసేపు కూర్చొని,చిన్ననాటి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు.ఆ సమయంలో ఆయన ముఖంలో కనిపించిన భావోద్వేగం అక్కడున్న పూర్వ విద్యార్థులను సైతం కదిలించింది.

**"ఈ బడికి నేను ఏదో ఒకటి చేయాలి..."**

తాను చదువుకున్న పాఠశాల అభివృద్ధికి తన వంతు సహకారం అందించాలనే ఆలోచన తనలో ఎప్పటి నుంచో ఉందని షబ్బీర్ అలీ తెలిపారు."నేను చదువుకున్న బడి ఇది.ఈ పాఠశాల నాకు కేవలం ఒక విద్యాలయం కాదు..నా జీవితానికి పునాది వేసిన ప్రదేశం.ఇక్కడి నుంచే నా ప్రయాణం ప్రారంభమైంది.అందుకే ఈ బడికి ఏదో ఒక మంచి చేయాలనే తపన ఎప్పటికీ ఉంటుంది" అని ఆయన భావోద్వేగంగా పేర్కొన్నారు.1971లో తాను విద్యనభ్యసించిన ఈ పాఠశాల విద్యార్థులను,పూర్వ విద్యార్థులను కలుసుకోవడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు.తనతో కలిసి చదువుకున్న మిత్రులను మళ్లీ అదే పాఠశాల ప్రాంగణంలో కలుసుకోవడం తనకు మరపురాని అనుభూతి అని తెలిపారు.

**రూ.5 కోట్లతో ఆధునిక పాఠశాలగా రూపాంతరం.**

తాను చదువుకున్న పాఠశాల అభివృద్ధి కోసం ప్రత్యేక శ్రద్ధ తీసుకున్న షబ్బీర్ అలీ,ముఖ్యమంత్రి దృష్టికి పాఠశాల అవసరాలను తీసుకెళ్లి రూ.5 కోట్ల అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయించారు.పాఠశాల భవన అభివృద్ధితో పాటు విద్యార్థులకు నేటి ఆధునిక విద్యా ప్రమాణాలకు అనుగుణంగా సౌకర్యాలు కల్పించేందుకు ఆయన ప్రత్యేకంగా కృషి చేస్తున్నారు.అత్యాధునిక ల్యాబొరేటరీలు,కంప్యూటర్ ల్యాబ్‌లు,డిజిటల్ తరగతి గదులు,ఆధునిక విద్యా సౌకర్యాలతో పాఠశాలను తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నారు.పాఠశాల అభివృద్ధికి అవసరమైన చోట తన సొంతంగా కూడా ఖర్చు చేస్తూ సహకరిస్తున్నట్లు తెలిపారు.

**పూర్వ విద్యార్థులతో ఆత్మీయ సమ్మేళనం.**

ఈ సందర్భంగా పాఠశాలలో పూర్వ విద్యార్థులతో షబ్బీర్ అలీ ప్రత్యేక సమావేశం నిర్వహించారు.తనతో కలిసి చదువుకున్న పూర్వ విద్యార్థులను ఆత్మీయంగా పలకరించి,వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు.చిన్ననాటి అనుభవాలు,పాఠశాలలో గడిపిన రోజులు,అప్పటి ఉపాధ్యాయులు,స్నేహితులతో ఉన్న అనుబంధాలను గుర్తు చేసుకుంటూ పూర్వ విద్యార్థులతో సరదాగా ముచ్చటించారు.ఏళ్ల తర్వాత ఒకే చోట కలుసుకున్న పాత స్నేహితుల మధ్య ఆత్మీయత, ఆనందం,జ్ఞాపకాలతో పాఠశాల ప్రాంగణం సందడిగా మారింది.తాను చదివిన పాఠశాల పాత భవనం త్వరలో కొత్త రూపు సంతరించుకోనుండటంతో ఒకవైపు ఆనందంగా ఉన్నప్పటికీ,తన బాల్య జ్ఞాపకాలకు సాక్ష్యంగా నిలిచిన పాత భవనాన్ని వీడాల్సి రావడం కొంత భావోద్వేగానికి గురిచేసిందని షబ్బీర్ అలీ తెలిపారు."భవనం మారుతుంది...కానీ ఈ బడి నాకు ఇచ్చిన జ్ఞాపకాలు మాత్రం ఎప్పటికీ మారవు" అన్న ఆయన మాటలు అక్కడున్న వారిని భావోద్వేగానికి గురిచేశాయి.

**బడిని మరచిపోని బిడ్డ...**

జీవితంలో ఎంత ఎదిగినా తనను తీర్చిదిద్దిన విద్యాలయాన్ని మరచిపోకుండా,అదే పాఠశాల అభివృద్ధికి కోట్ల రూపాయల నిధులు తీసుకురావడమే కాకుండా ఆధునిక సౌకర్యాలతో తీర్చిదిద్దేందుకు కృషి చేయడం పట్ల పూర్వ విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.

**తాను చదివిన బడికి తిరిగి వచ్చి...**

అక్కడి విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేయాలనే ఆలోచనతో ముందుకు సాగుతున్న షబ్బీర్ అలీ ప్రయత్నాలు,"చదువు ఇచ్చిన బడికి రుణం తీర్చుకోవాలనే" గొప్ప మనసుకు నిదర్శనంగా నిలుస్తున్నాయని పలువురు అభినందించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ ఉమారాణి శ్రీనివాస్,గ్రంథాలయ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి,కైలాస్ శ్రీనివాస్,మహమ్మద్ ఇలియాస్,పండ్ల రాజు,పూర్వ విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.ఖ

## పాన్ షాప్‌ల సంఘం అధ్యక్షుడిగా నవీన్



జమ్మికుంట, ఆగస్టు 10 (నినాదం) :జమ్మికుంట పట్టణ పాన్ షాప్ ల సంఘం అధ్యక్షుడిగా పట్టణానికి చెందిన కృష్ణా పాన్ షాప్ యజమాని శ్రీరాముల నవీన్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అపర భద్రాద్రిగా పేరుపొందిన ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయ ప్రాంగణంలో జరిగిన సమావేశంలో పాన్ షాప్ యజమానులు అందరు కలిసి నవీన్ ను అధ్యక్షుడిగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షుడిగా రావుల అనిల్ కోశాధికారిగా ఎండి రఫీక్ సలహాదారుగా కట్కూరి వెంకన్నను సభ్యులు అనుకున్నారు. ఈ కార్యక్రమంలో సుమారు 38 మంది షాపుల యజమానులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నవీన్ మాట్లాడుతూ, తనపై నమ్మకంతో పాన్ షాప్ ల సంఘం అధ్యక్షుడిగా ఎన్నుకున్న సహచర మిత్రులకు కృతజ్ఞతలు తెలుపుతున్నానని భవిష్యత్తులో సంఘం అభివృద్ధి కోసం నిరంతరం పాటు పడతానని సంఘం సమస్యల పట్ల ఎప్పటికప్పుడు స్పందిస్తూ అందరికీ అందుబాటులో ఉంటానని ఈ అవకాశం కల్పించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుతున్నానని పేర్కొన్నారు. అనంతరం నూతన అధ్యక్షుడిని శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

## ఆస్తి కోసం వేధింపులు.. మహిళ ఆత్మహత్య

గాజులపేటకు చెందిన జక్కం రాజు (50) భార్య వీరమణి (40) ఈ నెల 8న మధ్యాహ్నం భార్యాభర్తల మధ్య గొడవ జరగడంతో ఇంటి నుంచి ఎవరికీ చెప్పకుండా వెళ్లిపోయింది. ఆమె కోసం కుటుంబ సభ్యులు, బంధువులు చుట్టుపక్కల వెతికినా ఆచూకీ లభించకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.ఈ క్రమంలో సోమవారం మెట్‌పల్లి శివారులోని జక్కం రాజుకు చెందిన వ్యవసాయ బావిలో మహిళ మృతదేహం కనిపించింది. సమా చారం అందుకున్న సీఐ సురేష్ బాబు, ఎస్సై పబ్బా కిరణ్ సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. మృతదేహాన్ని పరిశీలించగా అది వీరమణిదేనని గుర్తించారు. అనంతరం పోలీసులు మృతదేహాన్ని బావి నుంచి వెలికితీసి తదుపరి చర్యలు చేపట్టారు.మృతురాలి తమ్ముడు తోట బాల రాజు ఇచ్చిన ఫిర్యాదు, స్టేట్‌మెంట్ మేరకు పోలీసులు తదుపరి దర్యాప్తు చేపట్టారు. బాలరాజు తెలిపిన వివరాల ప్రకారం.. భర్త, కుమారు డు మృతిచెందడంతో వీరమణి ఒంటరిగా ఉండేది. ఆమెను తన సోదరి గంగమణి, ఆమె భర్త జక్కం రాజు కిస్టాపూర్ నుంచి మెట్‌పల్లికి తీసుకువచ్చి తమ వద్ద ఉంచుకు న్నారు. కొంతకాలంగా ఆస్తి విషయమై వీరమణిని గంగమణి, జక్కం రాజు వేధించేవారని ఆరోపించారు. వారి వేధింపులు భరించలేక వీరమణి ఆత్మహత్యకు పాల్పడినట్లు బాలరాజు పోలీసులకు ఇచ్చిన స్టేట్‌మెంట్‌లో పేర్కొన్నారు.దీంతో జక్కం రాజు, గంగమణిపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు దర్యాప్తులో తేలాల్సి ఉందని పోలీసులు తెలిపారు.



## 1990 బ్యాచ్ హెడ్ కానిస్టేబుల్ లకు 'ఏఎస్ఐ' లు గా పదోన్నతి

### పదోన్నతి పొందిన పోలీస్ సిబ్బందిని

### అభినందించిన జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల, IPS:

నిర్మల్ ప్రతినిధి, ఆగస్టు 10 ( నినాదం):నిర్మల్ జిల్లా పోలీస్ శాఖలో విధులు నిర్వహిస్తున్న 1990 బ్యాచ్‌కు చెందిన ముగ్గురు హెడ్ కానిస్టేబుళ్లకు అసిస్టెంట్ సబ్-ఇన్‌స్పెక్టర్ (ASI)లుగా పదోన్నతి లభించింది.పదోన్నతి పొందిన వారిలో ఎఐజ 1285 ఎస్.ఎస్. చంద్రప్రకాష్ – మామడ పోలీస్ స్టేషన్, ఎఐజ 547 ఎస్. చంద్రశేఖర్ – నిర్మల్ రూరల్ పోలీస్ స్టేషన్, HC 448 ఏ. సాయన్న – సోన్ పోలీస్ స్టేషన్ ఉన్నారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల, IPS గారు పదోన్నతి పొందిన సిబ్బందిని అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. పోలీస్ శాఖలో సుదీర్ఘకాలంగా విధులు నిర్వహిస్తూ ప్రజలకు అందించిన సేవలను ఎస్పీ గారు అభినందించారు.పదోన్నతి అనేది సిబ్బంది కృషి, అంకితభావానికి గుర్తింపుగా భావించాలని, నూతన హోదాలో మరింత బాధ్యతతో విధులు నిర్వహించాలని ఎస్పీ గారు సూచించారు. ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని తెలిపారు.క్రమశిక్షణ, నిజాయితీ, అంకితభావం, బాధ్యతాయుతమైన విధి నిర్వహణతో నూతన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించి పోలీస్ శాఖకు మంచి పేరు తీసుకురావాలని ఎస్పీ గారు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల, IPS గారితో పాటు భైంసా ఖూూ సాయి కిరణ్, ఖూూ గారు పాల్గొని పదోన్నతి పొందిన సిబ్బందిని అభినందించారు.

# రైతు కార్మిక సంఘాల జైల్ భరో జయప్రదం

నిజామాబాద్ ప్రతినిధి, ఆగస్టు 10 (నినాదం) : నరేంద్ర మోడీ ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ దేశ వ్యాప్త జైల్ భరో కార్యక్రమంలో భాగంగా సోమవారం జిల్లాలో కార్మిక రైతు సంఘాలు జైల్ భరో కార్యక్రమాన్ని నిర్వహించాయి. రాజీవ్ గాంధీ ఆడిటోరియం నుండి ధర్నా చౌక్ వరకు ర్యాలీ నిర్వహించి, ధర్నా చౌక్ వద్ద రాస్తారోకో నిర్వహించారు. వాహనాలు ఎక్కడికక్కడ ఆగిపోవడంతో ట్రాఫిక్ స్తంభించింది. దీంతో పోలీసులు నాయకులను అరెస్టు చేసి 1వ టౌన్ పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా సిఐటియూ జిల్లా ఉపాధ్యక్షులు రమేష్ బాబు, ఎఐటియూసి జిల్లా అధ్యక్షులు వై.ఓమయ్య, టీయూసీఐ, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.సుధాకర్, ఇఫ్టూ జిల్లా అధ్యక్షులు బి.భూమయ్య, ఎఐపీఎస్ కె.రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.దేవారం,ఎఐకెఎస్, రాష్ట్ర ఉపాధ్యక్షులు కే.భూమయ్య, ఎఐఏడబ్ల్యూవో రాష్ట్ర కార్యదర్శి పెద్ది వెంకట్రాములు, ఎఐకెఎంఎస్ రాష్ట్ర కార్యదర్శి భాస్కర్, జిల్లా అధ్యక్షులు వి.భూమయ్య లు మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రభుత్వం భారత రైతాంగాన్ని అమెరికాకు, కార్మిక వర్గాన్ని కార్పొరేట్ కంపెనీలకు తాకట్టు పెడుతున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ కంపెనీలకు అప్పగిస్తున్నదన్నారు. కార్మిక, రైతు,వ్యవసాయ కూలీ రంగాలను నిర్వీర్యం చేస్తుందన్నారు. మోడీ ప్రభుత్వ విధానాలను నిరసిస్తూ క్విట్ ఇండియా స్ఫూర్తితో నేడు దేశవ్యాప్తంగా కార్మిక రైతు సంఘాలు జైల్ భరో కార్యక్రమాన్ని విజయవంతం చేశామన్నారు. కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలన్నారు. కనీస వేతనాలు అమలు చేయాలన్నారు. పంటలకు కనీస మద్దతు ధరల చట్టాన్ని చేయాలన్నారు. విద్యుత్ సవరణ బిల్లును ఉపసంహరించుకోవాలన్నారు. అమెరికాతో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాన్ని రద్దు చేయాలన్నారు. ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణను ఆపివేయాలని డిమాండ్ చేశారు. పెరుగుతున్న పెట్రోల్, డీజిల్, గ్యాస్ ,నిత్యవసర వస్తువుల ధరలను తగ్గించాలన్నారు. ఇప్పటికైనా నరేంద్ర మోడీ ప్రభుత్వం తన ప్రజా వ్యతిరేక విధానాలను వెనక్కి తీసుకోవాలని, లేనిచో ఈ దేశంలోనే కోట్లాది కార్మికులు, రైతులు, వ్యవసాయ కూలీలు సంఘటితమై ఈ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వివిధ రైతు, కార్మిక సంఘాల నాయకులు వెంకన్న, రాజేశ్వర్, సురేష్, సాయరెడ్డి, హన్మండ్లు, శివకుమార్, మల్లికార్జున్, రాజన్న, సత్యక్క, సాయగౌడ్, కిషన్, కిరణ్, ఒడ్డెన్న, అరవింద్, ఎర్రన్న, నసీర్, గోవర్ధన్, భాను నర్సయ్య, సాయిలు, అలీ తదితరులు పాల్గొన్నారు.




# తీజ్ పండుగ విజయవంతానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు

నిజామాబాద్ ప్రతినిధి, ఆగస్టు 10 (నినాదం) : నిజామాబాద్ జిల్లా కేంద్రంతో పాటు జిల్లా పరిధిలోని వివిధ తాండాలలో ఆషాఢ మాసంలో బంజారా సంప్రదాయాలకు అనుగుణంగా నిర్వహించిన తీజ్ పండుగ ఉత్సవాలు తొమ్మిది రోజుల పాటు ఘనంగా కొనసాగి విజయవంతంగా ముగిశాయి. ఈ సందర్భంగా నిర్వహించిన విలేకరుల సమావేశంలో జిల్లా తీజ్ కమిటీ బాధ్యులు లక్ష్మణ్ నాయక్ మాట్లాడుతూ తీజ్ పండుగను అంగరంగ వైభవంగా సంప్రదా యబద్ధంగా నిర్వహించుకోవడానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ జిల్లా తీజ్ కమిటీ తరఫున హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు. తీజ్ ఉత్సవాల్లో పాల్గొని బంజారా సమాజం యొక్క సంస్కృతి, సంప్ర దాయాలకు తమ మద్దతు తెలిపిన నిజామాబాద్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ, నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి, నగర మేయర్



ఉమారాణి, కార్పొరేట ర్లకు,ప్రజాప్రతినిధులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అలాగే వివిధ తాండాల నుంచి తరలివచ్చి తొమ్మిది రోజుల పాటు తీజ్ వేడు కల్లో పాల్గొని విజయవంతం చేసిన అక్కా చెల్లెళ్లు, యువతులు, యువకు లు, సమాజ పెద్దలు, తాండా నాయకులు, కారోబారులు, పూజారులు, తీజ్ కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. నిజామాబాద్ నగరంలో తీజ్ పండుగను ఎలాంటి ఆటంకాలు లేకుండా ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకు నేందుకు సహకరించిన నగర ప్రజలు, ప్రభుత్వ ఉద్యోగులు, పోలీసు, ఇతర అధికార యంత్రాం గం, నాయకులు, తాండా పెద్దలు, యువతీ యువకులకు జిల్లా తీజ్ కమిటీ తరఫున ప్రత్యేక ధన్యవా దాలు తెలియజేశారు. తీజ్ పండుగ బంజారా సమాజానికి ఎంతో ప్రత్యేకమైన ఆచార, సంప్రదాయ పండుగ అని లక్ష్మణ్ నాయక్ తెలిపారు. ప్రతి సంవత్సరం ఆషాఢ మాసంలో తొమ్మిది రోజుల పాటు నిర్వహించే ఈ పండుగలో ము ఖ్యంగా పెళ్లికాని యువతులు తీజ్‌ను భక్తిశ్రద్ధలతో ఆరాధిస్తూ, తమ భవిష్యత్ జీవితం సుఖసంతోషాలతో ఉండాలని కోరుకోవడం బంజారా సంస్కృతిలో గొప్ప సంప్రదాయమని పేర్కొన్నారు. బంజారా సంస్కృతి, సంప్రదాయాలు, ఆచారాలు, పండు గల విశిష్టతను భవిష్యత్ తరాలకు అందించేందుకు ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా కృషి చేయాలని జిల్లా తీజ్ కమిటీ పిలుపునిచ్చింది. ఈ సమావేశంలో తీజ్ కమిటీ సభ్యులు చంద్రు నాయక్, మాజి కార్పొరేట్ చాంగు బాయి, రమేష్ రాథోడ్, గంగారాం, సర్పంచ్ డా. రమావత్ లాల్ సింగ్, నరేష్ పాల్గొన్నారు.

## మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి మానవత్వం

### అనారోగ్యంతో ఉన్న నిరుపేదకు రూ. 5 లక్షల LOC మంజూరు



**చెన్నూర్ ఆగస్టు 10(నినాదం) :** ఆపదలో ఉన్న పేద ప్రజలకు తానున్నానంటూ భరోసా కల్పిస్తున్నారు చెన్నూర్ శాసనసభ్యులు, రాష్ట్ర కార్మిక, మైనింగ్ శాఖ మంత్రి డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి. చెన్నూర్ మున్సిపాలిటీ పరిధిలోని 8వ వార్డు కాలనీకి చెందిన నేన్నెల చిన్నరాజం అనే వ్యక్తి తీవ్ర అనారోగ్యానికి గురయ్యారు. మెదడుకు రక్త సరఫరా నిలిచిపోవడంతో అతనికి అత్యవసరంగా శస్త్రచికిత్స చేయాల్సి వచ్చింది. అయితే, వారి ఆర్థిక పరిస్థితి అత్యంత దయనీయంగా ఉండడంతో కుటుంబ సభ్యులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు.త్వరితగతిన స్పందించిన మంత్రి:బాధితుడి పరిస్థితిని గమనించిన 8వ వార్డు కౌన్సిలర్ సుంకరి శిరీష--సంతోష్ వెంటనే స్పందించారు. ఈ విషయాన్ని మంత్రి డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి దృష్టికి తీసుకెళ్లగా, ఆయన మానవత్వంతో స్పందించి శస్త్రచికిత్స నిమిత్తం రూ. 5,00,000/- (ఐదు లక్షల రూపాయల) విలువైన (ఎల్ ఓ సి) ని మంజూరు చేయించారు. ఈ రోజు మంజూరైన రూ. 5 లక్షల ఎల్ ఓ సి పత్రాన్ని కౌన్సిలర్ సుంకరి శిరీష సంతోష్ బాధితుడి కుటుంబ సభ్యులకు అందజేసి ధైర్యం చెప్పారు ఈ కార్యక్రమంలో చెన్నూరు మున్సిపల్ వైస్ చైర్మన్ కౌన్సిలర్లతో పాటు పట్టణ కన్వీనర్ మహేష్ కోఆప్షన్ సభ్యులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## బోధన్‌లో జైల్ భరో కార్యక్రమం విజయవంతం



**బోధన్ ప్రతినిధి, ఆగస్టు 10(నినాదం ):** కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా, కార్మిక, రైతు వ్యతిరేక విధానాలకు నిరసనగా బోధన్ పట్టణంలో వామపక్ష పార్టీలు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో జైల్ భరో కార్యక్రమం నిర్వహించారు. స్థానిక అంబేద్కర్ చౌరస్తా నుండి రైల్వే గేటు వరకు ర్యాలీ నిర్వహించి అక్కడ రాస్తారోకో చేపట్టారు. ట్రాఫిక్ కు అంతరాయం కలగడంతో పోలీసులు అక్కడికి చేరుకొని వారిని అదుపులోకి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా టియుసిఐ రాష్ట్ర నాయకులు మల్లేష్,ఇఫ్టూ జిల్లా అధ్యక్షులు వరదయ్య, సిఐటియు జిల్లా అధ్యక్షులు శంకర్ గౌడ్, ఎన్ పి ఆర్ డి జిల్లా ప్రధాన కార్యదర్శి ఏషాల గంగాధర్ లు మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం అమెరికాతో చేసుకున్న స్వేచ్ఛ వాణిజ్య ఒప్పందాలను ఉపసంహరించుకోవాలని, నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలని, రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని, తదితర డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని లేనిపక్షంలో కార్మిక, కర్షక, ప్రజానీకంతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాగమణి, దాల్ మల్కాపోశెట్టి, జంగం గంగాధర్, పర్వయ్య, కార్మికులు పాల్గొన్నారు.

## నూతనంగా ఏర్పాటు చేసిన ప్రైమ్ ల్యాబ్ క్లినికల్ లాబరేటరీ ప్రారంభం..



నిర్మల్ ప్రతినిధి, ఆగస్టు 10 ( నినాదం): సోమవారం నిర్మల్ పట్టణంలోని ఎలక్ట్రిసిటీ ఆఫీస్ ఎదురుగా నూతనంగా ఏర్పాటు చేసిన ప్రైమ్ ల్యాబ్ క్లినికల్ లాబొరేటరీని మున్సిపల్ వైస్ చైర్మన్ అప్పాల గణేష్ చక్రవర్తి ప్రారంభించారు.ఈ సందర్భంగా ల్యాబొరేటరీ నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రజలకు నాణ్యమైన వైద్య పరీక్షలు అందుబాటులోకి రావడం అభినందనీయమని అన్నారు. ఈ ల్యాబొరేటరీ ద్వారా నిర్మల్ పట్టణ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు జకి, గోపు గోపీ, ఎస్పీ రాజు, ఇమ్రానుల్లా, రఫీ, జాకీర్, కత్తి నరేందర్,ఇర్ఫాన్, సాకీర్ మరియు అజార్ సాబ్, అమీర్ సాబ్, హస్మాత్, బాదర్, యూనుస్, అషు, అల్తాఫ్,పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



## దీక్ష జూనియర్ కళాశాలలో ఫ్రెషర్స్ డే వేడుకలు

మరొక ముఖ్య అతిథి లేబర్ కమిషనర్ ముత్యం రెడ్డి మాట్లాడుతూ– నేటి పోటీ ప్రపంచంలో విద్యతో పాటు సాంకేతిక పరిజ్ఞానం, సమయపాలన మరియు వ్యక్తిత్వ వికాసం ఎంతో అవసరమనీ అన్నారు. సమయాన్ని వృథా చేయకుండా క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించినప్పుడే సమాజంలో ఉన్నత స్థానాలకు చేరుకోగలరని విద్యార్థులకు మార్గదర్శనం చేశారు. మత్తు పదార్థాలు, చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ, తల్లిదండ్రుల నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని పిలుపునిచ్చారు.నా ణ్యమైన విద్య అందించడమే మా ధ్యేయం.కళాశాల యాజమాన్యం కళాశాల ప్రిన్సిపాల్ సిహెచ్ వెంకటరెడ్డి, డైరెక్టర్ ప్రమోద్ రావు నూతన విద్యార్థులకు ఆత్మీయ స్వాగతం పలుకుతూ శుభాకాంక్షలు తెలిపారు. తమ కళాశాలలో కేవలం పాఠ్యాంశాల బోధనకే పరిమితం కాకుండా విద్యార్థుల సర్వాంగీణ వికాసానికి ప్రాధాన్యత ఇస్తామని వెల్లడించారు. ఉత్తమమైన అధ్యాపక బృందం, మౌలిక వసతులతో ప్రతి విద్యార్థిని రేపటి ఉత్తమ పౌరుడిగా తీర్చిదిద్దడమే తమ ధ్యేయమని స్పష్టం చేశారు. విద్యార్థులు భయం వీడి సందేహాలను నివృత్తి చేసుకుంటూ జ్ఞానాన్ని పెంపొందించుకోవాలని కోరారు.

**ఆకట్టుకున్న సంస్కృతిక ప్రదర్శనలు..**

**సందడి చేసిన ఆటపాటలు:**

ఈ వేడుకల్లో భాగంగా ద్వితీయ సంవత్సరం విద్యార్థులు తమ జూనియర్లకు ఘనంగా స్వాగతం పలుకుతూ ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. విద్యార్థులు చేసిన జానపద, సినీ రికార్డింగ్ నృత్యాలు, నటన, శాస్త్రీయ సంగీత ప్రదర్శనలు సభలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. కళాశాల ప్రాంగణం విద్యార్థుల ఈలలు, చప్పట్లు, ఉత్సాహపూరిత కేరింతలతో హోరెత్తింది. వివిధ రకాల వినోదాత్మక ఆటలు పోటీలుగా నిర్వహించి, విజేతలకు బహుమతులు అందజేశారు.కార్యక్రమం ముగింపులో ప్రథమ సంవత్సరం విద్యార్థుల నుండి ప్రతిభ ఆధారంగా 'మిస్టర్ ఫ్రెషర్', 'మిస్ ఫ్రెషర్' లను ఎంపిక చేసి అతిథుల చేతుల మీదుగా సత్కరించారు. అనంతరం విద్యార్థులందరికీ రుచికరమైన విందు ఏర్పాటు చేశారు.ఈ వేడుకల్లో కళాశాల అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని దిగ్విజయం చేశారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

బోధన్ ప్రతినిధి, ఆగస్టు 10:(నినాదం ):బోధన్ పట్టణంలో అభివృద్ధి పనుల కారణంగా మంగళవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని బోధన్ పట్టణ ట్రాన్స్ కో ఏఈ 1 నాయిని కృష్ణ తెలిపారు. షర్బతి కెనాల్, సరస్వతి నగర్, గవర్నమెంట్ హాస్పిటల్ ఏరియా, శివాలయం టెంపుల్ ఏరియా, ఓల్డ్ బస్టాండ్, మార్కెట్ రోడ్డు, అంబేద్కర్ చౌరస్తా, కోర్ట్ ఏరియా, విశ్వేశ్వరయ్య పార్క్ లో గల కాలనీలకు మధ్యాహ్నం 3 గంటల నుండి సాయంత్రం5 గంటల వరకు విద్యుత్ సరఫరా లో అంతరాయం ఉంటుంద న్నారు.కావున విద్యుత్ వినియోగ దారులు సహకరించాలని కోరారు.

# తిప్పాపూర్ పిఏసిఎస్ ప్రమాణ స్వీకారానికి షబ్బీర్ అలీ


ఆయనతో పాటు నూతన పాలకవర్గ సభ్యులు కూడా ప్రమాణ స్వీకారం చేసి బాధ్యతలు స్వీకరించారు.అనంతరం జరిగిన కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ మాట్లాడుతూ రైతుల ఆర్థికాభివృద్ధికి సహకార సంఘాలు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు.గ్రామీణ ప్రాంతాల్లో రైతులకు అవసరమైన రుణాలు,విత్తనాలు,ఎరువులు,వ్యవసాయ సంబంధిత సేవలు సకాలంలో అందేలా పిఏసిఎస్ లు మరింత సమర్థవంతంగా పనిచేయాలని సూచించారు."రైతు బాగుంటేనే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలపడుతుంది.రైతుల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అనేక సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తోంది. రైతులకు అండగా నిలవడం ప్రభుత్వ ప్రధాన బాధ్యత.పిఏసిఎస్ లు రైతులకు మరింత చేరువగా ఉంటూ వారి సమస్యలను పరిష్కరించడంలో ముందుండాలి" అని షబ్బీర్ అలీ అన్నారు.తిప్పాపూర్ పిఏసిఎస్ నూతన చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన తిరుపారి భీమ్ రెడ్డికి షబ్బీర్ అలీ ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.రైతుల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ సహకార సంఘం అభివృద్ధికి కృషి చేయాలని,ప్రతి రైతుకు సమానంగా సేవలు



అందించాలని సూచించారు.పిఏసిఎస్ ద్వారా రైతులకు అందే సేవలను మరింత విస్తరించడంతో పాటు,సహకార సంఘాన్ని ఆర్థికంగా బలోపేతం చేసేందుకు నూతన పాలకవర్గం కృషి చేయాలని ఆయన ఆకాంక్షించారు.రైతుల సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు తనవంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు.కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని,వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేయడంతో పాటు గ్రామీణ



ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో డిసిసి మాజీ అధ్యక్షులు కైలాస్ శ్రీనివాస్ రావు.గ్రంథాలయ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి,ఇంద్రకరణ్ రెడ్డి,ఎడ్ల రాజిరెడ్డి,మహమ్మద్ ఇలియాస్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు,నరేందర్ రెడ్డి,ఐరేణి సందీప్,రమేష్ గౌడ్,నవసిలాల్ నాయక్,పాత రాజు,ఇప్ప శ్రీనివాస్,తిరుమల గౌడ్,భూమని బాలరాజ్,



రెడ్డినాయక్,ఇరెనీ నర్సయ్యా,గోనె శ్రీనివాస్,గాల్ రెడ్డి,లింబాద్రి,సుధాకర్ రెడ్డి,వెంకటేష్,లింగారెడ్డి,అంకం కృష్ణారావు,ప్రవీణ్ రెడ్డి,సుదర్శన్,చాట రాజేశ్వర్,సాయినాథ్,జీవన్,నాగరాజ్ గౌడ్,యాదవ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,పిఏసిఎస్ నూతన పాలకవర్గ సభ్యులు,రైతులు,గ్రామ పెద్దలు,సహకార సంఘం అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్‌లో ప్రతి కార్యకర్తకు సముచిత గుర్తింపు

**అవకాశాలు వెతుక్కుంటూ వస్తాయి..కొంత ఆలస్యం కావచ్చు కానీ అన్యాయం జరగదు.**

**రైతులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం - కాంగ్రెస్ అంటే రైతులు..రైతులు అంటే కాంగ్రెస్:**

**ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్.**

కామారెడ్డి రూరల్,ఆగస్టు 10 ( నినాదం ) : పార్టీ కోసం ఏళ్ల తరబడి కష్టపడుతున్న నాయకులు,కార్యకర్తలకు అవకాశాలు వెతుక్కుంటూ వస్తాయని,కొంత ఆలస్యం కావచ్చేమో కానీ ఎవరికీ అన్యాయం జరగదని స్పష్టం చేశారు.కామారెడ్డి పట్టణంలోని గోపాల స్వామి ఆలయం సమీపంలోని సొసైటీ కార్యాలయంలో కామారెడ్డి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నూతన చైర్మన్‌గా ఎన్నికైన గూడెం శ్రీనివాస్ రెడ్డి ప్రమాణ స్వీకార కార్యక్రమం నిర్వహించారు.అనంతరం కామారెడ్డిలోని క్లాసిక్ ఫంక్షన్ హాల్‌లో నూతనంగా ఎన్నికైన చైర్మన్,డైరెక్టర్ల అభినందన సభ,సన్మాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ నూతన చైర్మన్ గూడెం శ్రీనివాస్ రెడ్డితో పాటు డైరెక్టర్లను అభినందించి,శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడుతున్న నాయకులు,కార్యకర్తలకు భవిష్యత్తులో మరిన్ని అవకాశాలు లభిస్తాయని అన్నారు.పార్టీని నమ్ముకుని పనిచేసిన కార్యకర్తలను కాంగ్రెస్ ఎప్పటికీ విస్మరించదు" అని షబ్బీర్ అలీ స్పష్టం చేశారు.పార్టీ అధికారంలోకి రావడానికి కార్యకర్తలు చేసిన కృషి ఎంతోగొప్పదని,కార్యకర్తలే కాంగ్రెస్ పార్టీకి వెన్నెముక అని ఆయన అన్నారు.కష్టకాలంలో పార్టీ జెండాను మోసిన ప్రతి ఒక్కరినీ గుర్తించి తగిన గౌరవం కల్పించడమే కాంగ్రెస్ పార్టీ విధానమని తెలిపారు.

**రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం.**

కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని షబ్బీర్ అలీ అన్నారు.రైతుల సంక్షేమం,వ్యవసాయ రంగ అభివృద్ధి కోసం ప్రభుత్వం అనేక కార్యక్రమాలను అమలు చేస్తోందని తెలిపారు."కాంగ్రెస్ అంటేనే రైతులు.రైతులు అంటేనే కాంగ్రెస్" అని ఆయన పేర్కొన్నారు.రైతుల ప్రయోజనాలను కాపాడటంలో కాంగ్రెస్ పార్టీకి ప్రత్యేకమైన చరిత్ర ఉందని,రైతుల కష్టాలు తెలిసిన పార్టీ కాంగ్రెస్ అని అన్నారు.రైతులకు అవసరమైన సమయంలో ప్రభుత్వం అండగా నిలిచి,వారి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తోందని తెలిపారు.వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేయడంతో పాటు రైతులకు ఆర్థికంగా భరోసా కల్పించేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను ఆయన వివరించారు. రైతులు అభివృద్ధి చెందితేనే రాష్ట్రం,దేశం అభివృద్ధి చెందుతాయని అన్నారు.సహకార సంఘాలు రైతులకు మరింత చేరువ కావాలి.పిఏసిఎస్ నూతన చైర్మన్,డైరెక్టర్లు రైతులకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని షబ్బీర్ అలీ సూచించారు.సహకార సంఘాలు కేవలం రాజకీయ పదవులు కాకుండా రైతుల సంక్షేమానికి పనిచేసే





వేదికలుగా మారాలని ఆయన ఆకాంక్షించారు.రైతులకు అవసరమైన సహకారం అందిస్తూ,వ్యవసాయ రంగ అభివృద్ధిలో పిఏసిఎస్ లు కీలక పాత్ర పోషించాలని అన్నారు.కామారెడ్డి సొసైటీ నూతన చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన గూడెం శ్రీనివాస్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన షబ్బీర్ అలీగారు,రైతుల నమ్మకాన్ని నిలబెట్టేలా పనిచేయాలని ఆకాంక్షించారు.డైరెక్టర్లంతా సమన్వయంతో పనిచేసి సొసైటీని మరింత బలోపేతం చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డిసిసి మాజీ అధ్యక్షులు కైలాస్ శ్రీనివాసరావు,గ్రంథాలయ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి,పిసిసి జనరల్ సెక్రటరీ బద్దం ఇంద్రకరణ్ రెడ్డి,కామారెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ ఉమా శ్రీనివాస్,పట్టణ అధ్యక్షులు ఐరేని సందీప్,పండ్లరాజు,గుడుగుల శ్రీనివాస్,అజ్మత్,భరత్,ఎడ్ల రాజిరెడ్డి,రాజా గౌడ్,నవసిలాల్,రమేష్ గౌడ్,అంకం కృష్ణారావు,ఆశ బోయిన శ్రీనివాస్,గోనె శ్రీనివాస్,భూమని బాలరాజ్,రెడ్డి నాయక్,ఇంద్రసేనారెడ్డి,మార్కెట్ కమిటీ చైర్మన్ లక్ష్మి,మాజీ ఎంపీపీ నర్సింగరావు,మున్సిపల్ కౌన్సిలర్లు,సర్పంచులు నాయకులు,ముఖ్య కార్యకర్తలు,పిఏసిఎస్ నూతన చైర్మన్ గూడెం శ్రీనివాస్ రెడ్డి,నూతన డైరెక్టర్లు,సహకార సంఘం ప్రతినిధులు,రైతులు,కార్యకర్తలు,అభిమానులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మద్యం రహిత మంచిరామి...

ముఖ్యంగా యువత మద్యానికి బానిసై తమ భవిష్యత్తును దెబ్బతీసు కుంటున్న పరిస్థితులను దృష్టిలో పెట్టుకున్న సర్పంచ్ ఉప్పు లక్ష్మి.. గ్రామం లో బెల్ట్‌షాపులకు చోటు లేకుండా చేయాలనే నిర్ణ యానికి వచ్చారు. మద్యం అందుబాటులో ఉంటే సమస్యలు పెరుగుతాయి. అందుబాటులో లేకుం డా చేస్తే కుటుంబాలు బాగుపడతాయనే ఆలోచన తో ఈ నిర్ణయం తీసుకన్నట్లు గ్రామస్థులు పేర్కొం టున్నా రు. ప్రజల సహకారంతో మద్యం విక్రయా లను అరికట్టి గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దాలనే ప్రయ త్నం మొదలైంది.

**విద్యావంతురాలైన సర్పంచ్ వినూత్న బాట....**

సర్పంచ్‌గా బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి ఉ ప్పు లక్ష్మి గ్రామాభివృద్ధితో పాటు ప్రజా సంక్షేమా నికి ప్రాధాన్యత ఇస్తున్నారని స్థానికులు చెబుతు న్నారు. కేవలం రోడ్లు, డ్రైనేజీలు, మౌలిక వసతుల అభివృద్ధి మాత్రమే కాకుండా.. గ్రామ ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచే నిర్ణయాలకూ ప్రాధా న్యం ఇస్తుండటం ప్రత్యేకతగా నిలుస్తోంది.అందు లో భాగంగానే బెల్ట్‌షాపుల నిషేధ నిర్ణయం తీసు కోవడం గ్రామంలో కొత్త చర్చకు దారితీసింది. మ హిళలు, పిల్లలు, యువత భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని తీసుకున్న ఈ నిర్ణయం సామాజికంగా కీలకమైన అడుగు గా పలువురు అభివర్ణిస్తున్నా రు.

**మహిళల భద్రతకు.. కుటుంబాల సంతోషానికి...**

మద్యం కారణంగా కుటుంబాల్లో తలెత్తే గొడవలు, ఆర్థిక ఇబ్బందు లు, మహిళలు ఎదుర్కొనే సమ స్యలు తగ్గాలంటే మద్యం వినియోగాన్ని నియం త్రించాల్సిన అవసరం ఉందని గ్రామస్థులు అం టున్నారు. ఈ నేపథ్యంలో బెల్ట్‌షాపుల నిషేధ ని ర్ణయం మహిళలకు ఊరటనిచ్చే చర్యగా మారు తుంద నే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి .గ్రామంలో మద్యం విక్రయాలకు అడ్డుకట్ట పడితే కుటుం బాల ఆదాయం అనవసర ఖర్చులకు వె ళ్లకుండా.. పిల్లల చదువులు, కుటుంబ అవస రాలకు వినియోగించే అవకాశం ఉంటుందని ప లువురు పేర్కొంటున్నారు.

**యువత భవిష్యత్తుపై ప్రత్యేక దృష్టి....**

మంచిరామి గ్రామ యువత మ ద్యానికి దూరంగా ఉండి విద్య, ఉపాధి, క్రీడలు, నైపుణ్యాభివృద్ధి వై పు



అడుగులు వేయాలన్నదే సర్పంచ్ లక్ష్యంగా కనిపిస్తోంది. యువతే గ్రామ భవిష్యత్తు అని భా విస్తూ.. వారిని చెడు అలవా ట్లకు దూరంగా ఉం చేందుకు గ్రామంలో అనుకూల వాతావరణం క ల్పించాలనే ప్రయత్నం చేస్తున్నా రు.మద్యం రహి త గ్రామం.. ఆరోగ్య కరమైన కుటుంబం.. అభివృ ద్ధి చెందిన సమా జం' అనే ఆలోచనతో ముందుకు సాగుతున్న ఈ కార్యక్రమం సఫలమైతే మంచి రా మి మరిన్ని గ్రామాలకు ఆదర్శంగా నిలిచే అవకా శం ఉంది.

**ఇతర గ్రామాలకు ఆదర్శంగా మంచిరామి...**

బెల్ట్‌షాపుల నిషేధానికి శ్రీకారం చుట్టిన మంచిరా మి గ్రామం ఇప్పుడు మండలవ్యాప్తంగా ప్రత్యేకం గా నిలుస్తోంది. గ్రామస్థుల సహకారం, ప్రజాప్రతి నిధుల



చొరవ, అధికారుల సమన్వయంతో మ ద్యం విక్రయాలను నియంత్రించగలిగితే మంచి రామిని పూర్తిస్థాయిలో మద్యం రహిత గ్రామంగా తీర్చిదిద్దవచ్చని స్థానికులు ఆశాభావం వ్యక్తం చే స్తున్నారు.అభివృద్ధి అంటే కేవలం మౌలిక వస తులు నిర్మించడం మాత్రమే కాదు.. ప్రజలు ఆరో గ్యంగా, ప్రశాంతంగా, సంతోషంగా జీవించే వాతా వరణాన్ని కల్పించడమే నిజమైన అభివృద్ధి అన్న సందేశాన్ని మంచిరామి సర్పంచ్ ఉప్పు లక్ష్మి ని ర్ణయం చాటిచెబుతోందని పలువురు అభినందిస్తు న్నారు.అయితే మద్యం రహిత గ్రామం దిశగా మంచిరామి వేసిన తొలి అడుగు మాత్రం మండ లంలో చర్చనీయాంశంగా మారింది.